ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది : 27.12.2024 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర మంత్రి మండలి మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసింది.
2. మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అంతిమ యాత్ర రేపు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మొదలవుతుంది.
3. ఫార్ములా ఈ రేస్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావును ఈనెల 31వ తేదీ వరకు అరెస్టు చేయరాదని తెలంగాణ హై కోర్టు ఆదేశాలు జారీ చేసింది.
4. తెలంగాణలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకుకు చెందిన 493 శాఖలు 2025 జనవరి 1వ తేదీ నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం కానున్నాయని టీజీబీ ఛైర్మన్ పై. శోభా ప్రకటించారు.

------------------

**CABINET CONDOLENCE**

కేంద్ర మంత్రి మండలి ఈ రోజు సమావేశమై మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసింది. దేశం ఒక ప్రముఖ రాజనీతిజ్ఞున్ని,

ప్రఖ్యాత ఆర్థిక వేత్తను, ఒక గొప్ప నేతను కోల్పోయిందని సంతాప తీర్మానంలో పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ మన్మోహన్ మృతి పట్ల 2 నిమిషాలు మౌనం పాటించారు. ఆ తీర్మానంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ జాతీయ యవనికపై తన ముద్రను వేశారని పేర్కొన్నారు. 1991 నుంచి 1996 మధ్య కాలంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన ఆర్థిక సంస్కరణలలో ఆయన కీలక పాత్ర గుర్తించుకోదగినవని తీర్మానంలో పేర్కొన్నారు. ప్రభుత్వంలో ప్రజా జీవితంలో ఆయన చేపట్టిన పలు కీలక పదవుల గురించి తీర్మానంలో ప్రముఖంగా ప్రస్తావించారు. మన్మోహన్ సింగ్ కు రేపు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆయన అంత్యక్రియల సందర్భంగా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు ఒక పూట సెలవుగా ప్రకటించారు.

**NSD**

---------------------------

**FUNERAL**

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అంతిమ యాత్ర రేపు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మొదలవుతుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్ సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ పార్థివ దేహం న్యూఢిల్లీలోని ఆయన నివాసంలోనే ఈ రోజు ప్రజల సందర్శనార్థం ఉంచుతారని, రేపు ఉదయం ఆయన పార్థివ దేహాన్ని కాంగ్రెస్ ప్రదాన కార్యాలయానికి తరలించినప్పుడు కూడా

ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఆయనకు నివాళులర్పించవచ్చని వేణుగోపాల్ పేర్కొన్నారు.

**NSD**

-----------------------------

**CONDOLENCE**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమమత్రి నరేంద్ర మోదీ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో నివాళులర్పించారు. అనంతరం విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో మన్మోహన్ సింగ్ మృతి పట్ల తాను తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని ప్రధానమంత్రి పేర్కొన్నారు. జీవితంలో సమస్యలను అధిగమించి ఉన్నత శిఖరాలకు ఎలా ఎదగాలనే దానికి డాక్టర్ మన్మోహన్ సింగ్ జీవితమే ఒక ఉదాహరణ అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. కేంద్రమంత్రులు అమిత్ షా, జెపీ నడ్డా, రాజ్ నాథ్ సింగ్, జ్యోతిరాధిత్య సింధియా, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ,లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే తదితరులు మాజీ ప్రధానమంత్రి నివాసంలో ఆయనకు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. వినయానికి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒక ఉదాహరణ అని మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

**NSD**

-----------------------------

**GOVERNOR**

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విచారం వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ భారత రాజకీయ చరిత్రలో ప్రసిద్ధి చెందిన జాతీయ నాయకుల్లో ఒకరని ఆయన తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆయన జీవితంలో నిర్వహించిన ప్రతి పదవిలోనూ తనదైన చెరగని ముద్ర వేశారని గవర్నర్ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ నివాసం చేరుకుని ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు.

**PN**

--------------------------------

**KTR**

ఫార్ములా ఈ రేస్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావుకు తెలంగాణ హై కోర్టులో ఈ రోజు ఊరట లభించింది. ఆయనను ఈ నెల 31వ తేదీ వరకు అరెస్టు చేయవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా 55 కోట్ల రూపాయల నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారనే ఆరోపణలతో తనపై అవినీతి నిరోధక శాఖ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ను కొట్టివేయాలంటూ తారక రామారావు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. కాగా ఏసీబీ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ లో తారక రామారావును ప్రధాన నిందితుడిగా పేర్కొనగా మాజీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్

అర్బన్ డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్ ను రెండవ నిందితుడిగా మాజీ హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిని మూడో నిందితునిగా పేర్కొన్నారు.

**SHANKAR**

------------------------

**BRS**

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో ఆయనకు నివాళులర్పించడానికి తమ పార్టీ ప్రతినిధులు హాజరవుతారని భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రకటించింది. మాజీ ముఖ్యమంత్రి,  బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు సూచనల మేరకు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు  కె. తారక రామారావు, పార్టీ పార్లమెంట్ సభ్యుల బృందంతో అంత్యక్రియలకు హాజరవుతారని ఈరోజు పార్టీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం తమ పార్టీ పోరాడినప్పుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ తమ పక్కనే నిలిచి ధైర్యం చెప్పారని, సడలని మద్దతు ఇచ్చారని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అన్నారు.

**DESK**

----------------------------

**KAVITHA**

ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రీ భాయి పూలే జయంతిని పురస్కరించుకుని జనవరి 3వ తేదీన హైదరాబాద్ లోని ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ

ఎన్నికల సందర్భంగా గత ఏడాది హామి ఇచ్చిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనకబడిన కులాల వారికి 42 శాతం రిజర్వేషన్ కల్పించడం, కామారెడ్డిలో ఆ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు కోసం ఈ ధర్నా చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆమె ఈ రోజు తన నివాసంలో 40 బీసీ ఆర్గనైజేషన్లతో సమావేశమైన తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు.

**PN**

-----------------------------

**APGVB**

తెలంగాణలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకుకు చెందిన 493 శాఖలు 2025 జనవరి 1వ తేదీ నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం కానున్నాయని టీజీబీ చైర్మన్ వై. శోభా ప్రకటించారు. ఒక రాష్ట్రం ఒక రూరల్ బ్యాంక్ పేరుతో అన్ని రాష్ట్రాల్లోని గ్రామీణ బ్యాంకింగ్ సేవలను మెరుగుపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం జరిగిందని ఆమె తెలిపారు. ఏపీజీవీబీ శాఖలకు చెందిన అన్ని శాఖల్లోని ఉద్యోగులు ఇకపై వారి ప్రస్తుత హోదాల్లోనే విలీనం చేసుకున్న సంస్థలో పని చేస్తారని ఆమె పేర్కొన్నారు. ఈ విలీన ప్రక్రియ వల్ల నిర్వాహణ సౌలభ్యం మెరుగుపడుతుందని టీజీబీ మొత్తం వ్యాపారం 928 శాఖల్లో 70 వేల కోట్లను అధిగమించి విస్తరిస్తుందని పేర్కొన్నారు.

**PN**

-------------------------

**యాదాద్రి భువనగిరి జిల్లా**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలోని అంజనపురి కాలనీలో 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన పిఎసిఎస్ భవనాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో బోనస్ అందిస్తుందని గుర్తు చేశారు.

**PTC**

---------------------------

**వరంగల్ జిల్లా**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామ శివారులో పులి సంచరిస్తున్నట్లు ఈరోజు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. స్థానికంగా ఉన్న పంట పొలాలలో పులి పాదముద్రలను గుర్తించిన అధికారులు పులి సంచారం నేపథ్యంలో రైతులు స్థానికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు, రైతులు ఒంటరిగా వెళ్లొద్దని, పులి సంచారం నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**పీటీసీ/ వరంగల్**

------------------------------

**ఆసిఫాబాద్ జిల్లా**

ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 3 న హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన వేయ్యి గొంతులు - లక్ష డప్పులతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురానున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ తెలిపారు. ఆసిఫాబాద్ మండలంలోని కొమ్మగూడ గ్రామంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 3వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించే వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమంలో మందకృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు.

**పిటిసి, ఆసిఫాబాద్**

---------------------------

**PENDING BILLS**

పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను పరిష్కరించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలంటూ రాష్ట్ర సర్పంచుల ఉమ్మడి కార్యాచరణ కమిటీ ఈ రోజు సూర్యాపేట పట్టణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనేక అభివృద్ధి పనులను వేగవంతం చేయడం కోసం మాజీ సర్పంచులు తమ సొంత నిధులను వెచ్చించారని పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఆ వినతి పత్రంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**PTC/SRPT**

-----------------------------

**SUREKHA**

తెలంగాణ నుంచి తిరుమలను సందర్శించే భక్తులు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ధీమా వ్యక్తం చేశారు. ఈ రోజు ఆమె శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంభికా మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానాన్ని తన కుటుంబ సభ్యులతో సందర్శించారు. ముఖ్యమంత్రి సూచన ప్రకారం ఇప్పటికే ఒక కమిటీ ఏర్పడిందని రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు తెలంగాణ నుంచి తిరుమలకు వెళ్లే భక్తుల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నాయని తెలిపారు.

**PTC/NLG**

-----------------------

**కామారెడ్డి జిల్లా ఆత్మహత్య కేసు**

కామారెడ్డి జిల్లాలో కలకలం రేపిన ఎస్సై, కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ ఆత్మహత్య కేసు విచారణను పోలీస్ శాఖ సీరియస్ గా తీసుకుంది. విచారణాధికారిగా సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్ ను నియమించింది. ఆయనతో పాటు మరొక ఇద్దరు ఎస్సైలు ఈ కేసు విచారణలో పాల్గొననున్నారు.

**పీటీసీ/రాజన్న సిరిసిల్ల**

---------------------------------------

**FUNERAL:** Former Prime Minister Dr. Manmohan Singh's final journey will commence from Congress party headquarters in New Delhi to cremation ground at 9.30 AM tomorrow. In a social media post, Congress party General Secretary K C Venugopal said mortal remains of former Prime Minister will be at his residence in New Delhi today for the public to offer their condolences. He added that his mortal remains will be taken to Congress office tomorrow morning and the public and party workers will have opportunity to offer their tributes.NSD 7

**CABINET CONDOLENCE:** Union Cabinet today expressed condolences over the demise of former Prime Minister Dr Manmohan Singh saying that in his passing away, the Nation has lost an eminent Statesman, renowned economist and a distinguished leader. It also passed a Condolence Resolution in the memory of Dr. Manmohan Singh and paid homage by observing a two-minute silence. The resolution said Dr. Manmohan Singh has left his imprint on national life. It added that Dr. Manmohan Singh served as India's Finance Minister between 1991 to 1996 and his role in ushering in a comprehensive policy of economic reforms is well recognized. The resolution also highlighted his academic as well as career in Government and public life. Dr. Manmohan Singh will be accorded State Funeral. On the day of State Funeral, a half day holiday will be declared in all the Central Government offices and CPSUs. NSD 12

**CONDOLENCE:**President Droupadi Murmu, Vice President Jagdeep Dhankar and Prime Minister Narendra Modi paid their last respects to late former Prime Minister Dr. Manmohan Singh at his residence in New Delhi today. Later in a video message Modi said nation is deeply saddened by demise of Dr Manmohan Singh. The Prime Minister said his life is an example for future generations regarding how people can rise above struggles and achieve greater heights.

Union Ministers Amit Shah, JP Nadda, Rajnath Singh, Jyotiraditya Scindia and former Congress President Sonia Gandhi, Leader of opposition in Lok Sabha Rahul Gandhi, Congress President Mallikarjun Kharge among other leaders visited residence of former Prime Minister and paid tributes to him. Expressing his condolences, former President Ram Nath Kovind said Dr Manmohan Singh was an example of politeness. NSD 12



**SUREKHA**: State Endowments Minister Konda Surekha today exuded confidence that the Andhra Pradesh government would positively look into the problems being faced by devotees from Telangana while visiting Tirumala. She said Andhra Pradesh government would take a positive initiative to resolve problems of Telangana devotees visiting Tirumala. She said this after having darshan at Sri Bhramaramba Mallikarjuna Swamy Varla Devasthanam in Srisailam along with her family. The Minister said that a committee has already been formed following directions from Chief Ministers of two Telugu States aimed at solving the problems of devotees from Telangana. PTC/NGK 9

**KAVITHA:** BRS MLC K Kavitha has announced a Maha Dharna at Dharna Chowk in Hyderabad on January 3 coinciding with the birth anniversary of social reformer Savitribai Phule. The protest aims to demand implementation of the Kamareddy BC Declaration and promise of 42 percent reservation for Backward Classes (BCs) in local body elections, as assured by Congress during the Assembly elections last year. Addressing the media after a meeting with over 40 BC organisations at her residence today, Kavitha criticised the Congress government for its failure to deliver on its promises. PN 8

**KTR;** Telangana High Court has extended relief today for BRS Working president Taraka Rama Rao from arrest till Tuesday in connection with alleged irregularities

in Formula-E Race case. Taraka Rama Rao filed the quash petition after ACB had filed a case against him charging him with criminal breach of trust and misappropriation of funds amounting to 55 crore rupees. The Anti-Corruption Bureau (ACB) had filed an FIR accusing Taraka Rama Rao of alleged financial irregularities in Formula E racing events. While Taraka Rama Rao was named the prime accused, former Municipal Administration and Urban Development (MAUD) principal secretary Arvind Kumar was named second accused and former HMDA chief engineer B L N Reddy third accused in the case. SHANKAR 9

**PENDING BILLS:** The State Sarpanches Joint Action Committee today submitted a petition at the Mahatma Gandhi statue in Suryapet town, calling for the attention of the State government to the plight of all the former sarpanches waiting for payment of their pending bills.The former sarpanches had spent from their pockets to address civic issues and to speed up development works. The former sarpanches demanded immediate payment of their pending bills. PTC/SRYT6



**MIM:** All India Majlis-e-Ittehadul Muslimeen (AIMIM) president and Hyderabad MP Asaduddin Owaisi expressed heartfelt condolences over the demise of former Prime Minister Manmohan Singh. He Hyderabad MP described the former PM’s demise as a significant loss for India. In his tribute, Owaisi said a partition refugee rose to become the RBI Governor, Finance Minister, and Prime Minister. His story is a remarkable one. PN 6

**GOVERNOR:** Telangana Governor Jishnu Dev Varma has expressed profound shock and grief over the passing of Dr. Manmohan Singh. In a message the governor said, Dr. Manmohan Singh was one of the most esteemed national leaders in the political history of India. He left an indelible mark on every position he held during his illustrious career. Meanwhile, Chief Minister Revanth Reddy paid his respects to the mortal remains of former Prime Minister Manmohan Singh today. Upon arriving in Delhi, Revanth Reddy went directly to late leader's

residence and offered floral tributes at Manmohan Singh's body. PN 8

**BRS:** The Bharat Rashtra Samithi (BRS) has announced that it will attend the funeral of former Prime Minister Dr Manmohan Singh to pay their respects. Following instructions from BRS leader and former Telangana Chief Minister K Chandrashekar Rao (KCR), party working President K T Rama Rao will lead a delegation of BRS MPs to the funeral, a party statement said today. Speaking on the occasion, former Chief Minister Chandrasekhar Rao said Prime Minister, he stood by him and the BRS party during his fight for Telangana, instilling courage and offering unwavering support. DESK 8

**APGVB:** Telangana Grameena Bank (TGB) chairman, Y Shobha, announced that all 493 branches of the Andhra Pradesh Grameena Vikas Bank (APGVB) located in Telangana will merge into TGB from January 1, 2025. This decision is part of a broader initiative by the Central government to streamline rural banking services across States, promoting the concept of "one state, one rural bank".In her statement to the media, Shobha emphasized that employees from the APGVB branches will continue their roles within the merged entity. The merger is expected to enhance operational efficiency, allowing TGB to handle a total business volume of approximately 70,000 crore rupees across its 928 branches. PN 9



**ALLU ARJUN:** The Nampally Court postponed the hearing of bail petition of Tollywood actor Allu Arjun's in stampede incident at Sandhya Theatre in Hyderabad. Allu Arjun, filed a petition in the Court requesting for regular bail. The court deferred the hearing to January 10, 2025 after the police sought additional time to file their counter. DESK 5

**HEADLINES**

1. Union Cabinet today expresses condolences over demise of former Prime Minister Dr Manmohan Singh.
2. Former Prime Minister Dr. Manmohan Singh's final journey will commence from Congress party headquarters in New Delhi to cremation ground at 9.30 AM tomorrow.
3. Telangana High Court extends relief for BRS Working president Taraka Rama Rao from arrest till Tuesday in connection with alleged irregularities in Formula-E Race case.
4. All 493 branches of the Andhra Pradesh Grameena Vikas Bank (APGVB) located in Telangana will merge into Telangana Grameena Bank from January 1, 2025.

**ORDER**

CABINET CONDOLENCE – FUNERAL - CONDOLENCE – GOVERNOR - BRS – MIM -

**BREAK**

KAVITHA - KTR – ALLU ARJUN – APGVB – SUREKHA - PENDING BILLS - OTHER ITEMS IF ANY…..